# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

## అబ్రాహాముకు దేవుని వాగ్దానం



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: M. Maillot; Tammy S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.



జలప్రళయం తరువాత
చాలా కాలానికి ప్రజలు
ఒక ప్రణాళిక వేశారు.



“ఆకాశాన్నంటేంత పెద్ద
గోపురంతో మనం ఒక
గొప్ప నగరం కట్టేద్దాం
మనమంతా ...



... కలిసి అక్కడ ఎల్లప్పుడు
నివసిద్దాం” అని అన్నారు.
ప్రతి ఒక్కరు ఒకే భాష
మాట్లాడారు.

తాను సృష్టించిన ప్రజలు
ప్రపంచమంతటా నివసించాలన్నది
దేవుని కోరిక. అందుచేత ఆయన
ఒక విశేషమైన పని చేశాడు.



అకస్మాత్తుగా కొంతమంది ప్రజలు వేరుగా మాట్లాడారు. దేవుడు వారికి కొత్త భాషలు ఇచ్చాడు.



ఒకే భాష మాట్లాడేవారంతా కలిసి వేరేచోటికి వెళ్ళిపోయారు. బహుశా ప్రజలు తమకు అర్థంకాని వారిని చూసి భయపడి ఉంటారేమో.



ఈవిధంగా మనుష్యులు వేర్వేరు దేశాలను నింపేలా చేశాడు దేవుడు. వాళ్ళు విడిచిపెట్టిన నగరం పేరు బాబెలు. అంటే



గందరగోళం అని అర్థం.

కొన్నేళ్ళ తర్వాత,
కల్దీయుల ఊరు
అనే ప్రదేశంలో
దేవుడు అబ్రాము
అనే మనిషితో
మాట్లాడాడు.



“ఈ దేశాన్ని
విడిచి నేను నీకు
చూపించబోయే
దేశానికి వెళ్ళు” అని
ఆజ్ఞాపించాడు
దేవుడు.



అబ్రాము దేవుని మాట విన్నాడు. దేవుడు అతన్ని కనానుకు నడిపించాడు. అతని భార్యయైన శారయి, తమ్ముడు కొడుకు లోతు కూడా అతని వెంట వెళ్ళారు.



కనాను దేశంలో అబ్రాము, లోతు ఇద్దరూ ధనవంతులయ్యారు. వాళ్ళకి చాలా పెద్ద పశువుల మందలున్నాయి. అన్ని పశువులకు సరిపోయినంత మైదాన ప్రాంతం అక్కడ లేదు.



లోతు మందలను కాచేవాళ్ళు అబ్రాము మందల కాపరులతో గొడవ పడ్డారు. “ఈలాంటి ఇబ్బందులు మనకు వద్దు, మనం విడిపోదాం. లోతూ, నీకు ఏ ప్రాంతం కావాలో ముందు నువ్వే కోరుకో” అన్నాడు అబ్రాము.



లోతు బాగా పచ్చని మైదానాలతో
నగరాలు, గ్రామాలు
ఉన్న ప్రాంతాన్ని
ఎంచుకున్నాడు.



అది చూడ్డానికి భలే ఉంది.
అయితే ఆ నగరాలు చాలా
చెడ్డవి/దుర్మార్గమైనవి.





లోతు వెళ్ళిపోయిన తర్వాత దేవుడు అబ్రాముతో మరలా మాట్లాడాడు. “ఈ కనాను దేశమంతటిని నీకు, నీ పిల్లలకు శాశ్వతంగా ఇస్తాను”.


అబ్రాము శారయిలకు పిల్లలు
లేరు. దేవుడు తన గొప్ప
వాగ్దానాన్ని ఎలా నెరవేర్చాడు?



దేవుని యొద్దనుంచి ముగ్గురు మనుష్యులు అబ్రాము శారయి దగ్గరకు వచ్చారు. “మీకొక బాబు” పుడతాడు అని వాళ్ళుఅన్నారు. అందుకు శారయి నవ్వింది.



ఆమె దేవుని సందేశాన్ని నమ్మలేదు. అప్పటికే ఆమె వయస్సు తొంభై ఏళ్ళు. అబ్రాము ఇకమీదట అబ్రాహాము (హెచ్చించబడిన తండ్రి) గా ...



... పిలువబడుతాడని, శారయి “శారా” (యువరాణి) గా పిలువబడుతుందని దేవుడు చెప్పాడు.



సోదోమ గోమొఱ్ఱా
అనే రెండు దుర్మార్గపు
పట్టణాలను నాశనం
చేస్తానని కూడా దేవుడు
అబ్రాహాముకు
చెప్పాడు.

అబ్రాహాము తమ్ముని
కొడుకు లోతు తన
కుటుంబంతోపాటు
సొదొమలోనే
ఉంటున్నాడు.



లోతు దేవుని హెచ్చరికను నమ్మాడుగాని అతని అల్లుళ్ళు సొదొమను విడిచివెళ్ళడానికి తిరస్కరించారు. ఎంత దుఃఖకరం. వారు దేవుని మాటను నమ్మలేదు.



కేవలం లోతు అతని
ఇద్దరు కూతుళ్ళు మాత్రమే
సురక్షితంగా బయటపడ్డారు.
అగ్ని గంధకాలు ఆదుర్మార్గపు
పట్టణాలను
కాల్చివేశాయి.



విచారకరమైన విషయం
ఏమిటంటే లోతు
భార్య దేవుని
హెచ్చరికను ...



... పెడచెవినపెట్టి
వెనక్కితిరిగి చూసింది. ఆమె
ఉప్పుస్తంబంగా
మారింది.



యెహోవా దేవుడు
అబ్రాహాము శారాలకు
ఇచ్చిన తన వాగ్దానాన్ని
నిలబెట్టుకున్నాడు.
ముసలితనంలో
సరిగ్గా దేవుడు
చెప్పినట్లే వారికొక
కొడుకు పుట్టాడు.
ఇస్సాకు
పుట్టినపుడు వాళ్ళు
ఎంత సంతోషించారో!




బహుశా
దేవుడు తనకు తన
సంతానానికి కానాను
దేశాన్ని శాశ్వతంగా
ఇస్తానని దేవుడిచ్చిన
వాగ్దానం
గురించికూడా
ఆలోచించిఉంటాడు.



దేవుడు
ఆవాగ్దానాన్ని కూడా
నెరవేర్చబోతున్నాడు.
దేవుడెల్లప్పుడు
వాగ్దానాలను
నెరవేరుస్తాడు.

అబ్రాహాముకు దేవుని వాగ్దానం

ఈ కథను మనము బైబిలులో

ఆదికాండము 11-21

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైె దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ఎల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16